




బుధవారం 29-4-2026 పేజీలు : 10

# ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు సిట్‌లతో అణిచివేసే కుట్ర

- మాజీ మంత్రి హరీష్ రావు
- ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ మాణిక్ రావులతో కలిసి మన్నె క్రిశాంక్ పరామర్శించిన హరీష్ రావు

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :

సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌తో పాటు మరో ఏడుగురు పార్టీ కార్యకర్తలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావులతో కలిసి మంగళవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీసుల తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు,రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు, సిట్లు, కమిషన్లు వేస్తూ అణచివేసే కుట్ర చేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలతో పాటు ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యం కల్పిస్తామని చెప్పి నేడు నియంతలా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వంపై ఫేక్ పోస్టులు పెడుతున్న వారి గురించి పోలీసులకు ఆధారాలతో సహా ఫోన్ అప్పగించి క్రిశాంక్ ఫిర్యాదు చేశారు.

మిగతా 2లో...

3 లో..

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



# బాల్యవివాహం బతుకు ఆగం

- బాల్య వివాహాలు రహిత జిల్లాగా మెదక్‌ను తీర్చిదిద్దాలి
-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 28 : ప్రజాపాలనబి 99 రోజుల ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మహిళా,శిశు, దివ్యాంగుల, మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహం బతుకు ఆగం అనే నినాదంతో రాందాస్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు.. ఈ కార్యక్రమానికి మెదక్ అదనపు కలెక్టర్ నాగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాల్య వివాహాన్ని ఆపి ఆరోగ్యకరమైన, విద్యావంతమైన సురక్షిత సమాజాన్ని నిర్మించాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.. బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అనేక చట్టాలు హక్కులు తీసుకువచ్చిందని వాటిని సద్వినిగం చేసుకోవాలని కోరారు అనంతరం బాల్యవివాహాలను రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు...

మిగతా 6లో...



# మంజీర డ్యాంలో విషాదం సరదా కోసం ఈతకు వెళ్లి యువకుడు మృతి




3 లో..

ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా మంజీర డ్యాం వద్ద విషాదం చోటుచేసుకుంది. ఈత కోసం వెళ్లిన ఓ యువకుడు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు ఏలూరు జిల్లాకు చెందిన గల్లంకి గణేష్‌గా గుర్తించారు.ఏలూరు జిల్లాకు చెందిన 25 ఏళ్ల గల్లంకి గణేష్, పాతా మైలారంలోని సోలాన్ కోర్ ఫార్మా కంపెనీలో పనిచేస్తూ ఇస్నాపూర్ గ్రామంలో నివసిస్తున్నాడు.

# స్వీయ గణనను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

## -జన గణన స్వీయ నమోదు చేసుకున్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్: జన గణన ప్రక్రియలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వీయ నమోదు చేసుకున్నారు. జన గణనలో ఎవరికి వారు స్వయంగా వివరాలు నమోదు చేసుకునేలా అందుబాటులోకి తెచ్చిన ఆన్ లైన్ వెబ్ సైట్ హ్టైజూం://ఒవ.ఎవఅంబం.గ్రశీజ.అఅ ద్వారా తన వివరాలను నమోదు చేసుకున్నారు. కలెక్టరేట్ సమావేశం మందిరంలో మంగళవారం అదనపు కలెక్టర్ పాండు, సెన్సెస్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రమాదేవి, సిపిఓతో కలిసి కలెక్టర్ మీడియాతో ప్రెస్ మీట్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జన గణన ప్రక్రియను సులభంగా, సమగ్రంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం డిజిటల్ స్వీయ గణన విధానాన్ని అందుబాటులోకి తెచ్చిందని అన్నారు. ఆన్లైన్ ద్వారా ప్రజలు తమ వ్యక్తిగత, కుటుంబ వివరాలను వెబ్ పోర్టల్ లో కానీ, మొబైల్ యాప్ ద్వారా స్వయంగా నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. స్వీయ గణన ఈ నెల 26 నుండి ప్రారంభమైందని, మే 10వ తేదీ వరకు స్వీయ నమోదు చేసుకోవచ్చని సూచించారు. జన గణనకు సంబంధించిన సమాచారాన్ని 15 నిమిషాల వ్యవధిలో పూర్తి చేసుకోవచ్చని అన్నారు. వివరాలు నమోదు చేసిన అనంతరం ప్రత్యేకమైన సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి జారీ చేయబడుతుందని తెలిపారు. ప్రభుత్వంచే నియమించబడిన ఫీల్డ్ ఎన్యుమరేటర్లు క్షేత్రస్థాయిలో ఇంటికి వచ్చిన సమయంలో వారికి సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి నెంబర్ తెలియజేయాలని సూచించారు. ప్రజలు తమ వివరాలను ప్రస్తుతం ఆన్లైన్ పోర్టల్ ద్వారా స్వీయ నమోదు చేసుకుంటే, ఆన్‌లైన్‌లో నమోదు చేసిన సమాచారాన్ని సెల్ఫ్ ఎన్యుమరేషన్ ఐడి ద్వారా ఎన్యూమరేటర్ పరిశీలించి ధృవీకరిస్తారని అన్నారు. దీనివల్ల ఉద్యోగరీత్యా ఇతర ప్రాంతాల్లో ఉండే వారు, విద్యార్థులు, వలస కార్మికులు, ప్రయాణాల్లో ఉన్న ప్రజలు కూడా జనగణనలో వివరాలు నమోదు చేసుకునే వెసులుబాటు కల్పించారని కలెక్టర్ తెలిపారు. స్వీయ గణనలో ఖచ్చితమైన చిరునామా, సరైన వివరాలు నమోదు చేయాలని, వీటి ఆధారంగానే ఎన్యూమరేటర్లను నియమించడం జరుగుతుందన్నారు. జనగణన ప్రక్రియలో సాంకేతికతను వినియోగించి సమగ్రతను పెంచడం, ప్రతి పౌరుడి వివరాలు జన గణనలో చేరేలా చూడడమే లక్ష్యంగా ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన డిజిటల్ స్వీయ గణన ప్రక్రియను జిల్లాలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కోరారు. ప్రతి ఒక్కరి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని భరోసా కల్పించారు. సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ, సమగ్ర అభివృద్ధి సాధించేందుకు ఎంతగానో దోహదపడే జన గణనలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, జిల్లాలో ఈ ప్రక్రియ విజయవంతం అయ్యేందుకు సహకరించాలని కలెక్టర్ కోరారు. డిజిటల్ స్వీయ గణన గురించి ప్రసార మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించి ప్రజలను చైతన్య పరచాలని కలెక్టర్ కోరారు.

# మేడే సందర్భంగా ఆటల పోటీలు అభినందనీయం

## - ఆటలు ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయి

## -.సిఐటియు ఆధ్వర్యంలో మేడే క్రీడోత్సవాలు 2వ రోజు ప్రారంభంలో బుచినెల్లి సర్పంచ్



జహీరాబాద్, ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి న్యూస్): ప్రపంచ కార్మిక దీక్ష దినం మేడే సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో జహీరాబాద్ లో వర్కర్స్ స్పోర్ట్స్ పేరుతో సీఐటీయూ ఆధ్వర్యంలో మేడే క్రీడోత్సవాలు క్రికెట్ ను 2వ రోజు బుచినెల్లి సర్పంచ్ సునీత టాస్ వేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ మేడే సందర్భంగా ఆటల పోటీలు పెట్టడం అభినందనీయమని, ఆటలు పోటీలు ఆత్మస్థైర్యాన్ని పెంచుతాయని ఐక్యంగా ఉండి ఆటను గెలవాలని ఆత్మ స్థైర్యంతో క్రీడాకారులు ఉత్సాహంగా ఆడుతా రని, సిఐటియు కేవలం ఉద్యమాలు పోరాటాలు నిర్వహించడమే కాదు కార్మిక ఐక్యతకు ఆటల పోటీలను కూడా నిర్వ హిస్తుందని, ఐక్యతను పెంపొందించేందుకు ఈ వర్కర్స్ స్పోర్ట్స్ నిర్వహించడం బాగుందని అన్నారు. సిఐటియూ క్లస్టర్ కన్వీనర్ ఎస్. మహిపాల్ మాట్లాడుతూ మేడే సందర్భంగా విస్తృతంగా ఆటల పోటీలు వినూత్నమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని అందులో భాగంగానే ఈ ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని ఈ ఆటల పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను కూడా ప్రధానం చేయడం జరుగుతుందని అన్నారు. కేవలం ఉద్యమాలు, పోరాటాలు మాత్రమే కాదని, ఐక్యతకు ఆటల పోటీలు కూడా నిర్వహిస్తుందని అన్నారు. ఈ పోటీల్లో కార్మికులు ఎక్కువ సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహేంద్రడ మహీంద్రా, మహీంద్రా ట్రాక్టర్స్, సీఐఇ, రాక్ వూల్, అల్ఫ్ (సిఐటియు) ప్రధాన కార్యదర్శులు నరేష్, మహేశ్వర్, సందీప్ రెడ్డి, నారాయణ, రవి నాయకులు బాలరాజ్, రాజశేఖర్, బాగేశ్వర్, పులేందర్, సాయి గౌడ్, నజీర్, మోహన్, బహోద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు సిట్ లతో అణిచివేసే కుట్ర

## - మాజీ మంత్రి హరీష్ రావు

## -ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్ మాణిక్ రావులతో కలిసి మన్నె క్రిశాంక్ పరామర్శించిన హరీష్ రావు



ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ : సంగారెడ్డి జిల్లా కంది సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న బీఆర్ఎస్ సోషల్ మీడియా కన్వీనర్ మన్నె క్రిశాంక్‌తో పాటు మరో ఏడుగురు పార్టీ కార్యకర్తలను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావులతో కలిసి మంగళవారం మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పోలీసుల తీరుపై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు, రైతుల ఇబ్బందులు,రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే గొంతులపై అక్రమ కేసులు, సిట్లు, కమిషన్లు వేస్తూ అణిచివేసే కుట్ర చేస్తోందన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలతో పాటు ఏడో గ్యారంటీగా ప్రజాస్వామ్యం కల్పిస్తామని చెప్పి నేడు నియంతలా వ్యవహరిస్తున్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ నాయకత్వంపై ఫేక్ పోస్టులు పెడుతున్న వారి గురించి పోలీసులకు ఆధారాలతో సహా ఫోన్ అప్పగించి క్రిశాంక్ ఫిర్యాదు చేశారు. కానీ తప్పు చేసిన వారిని వదిలేసి, కంప్లైంట్ ఇచ్చిన క్రిశాంక్ నే అరెస్టు చేయడం అత్యంత దుర్మార్గం అన్నారు. దొంగలను వదిలేసి ఫిర్యాదుదారులను జైల్లో పెడతారా... ముఖ్యమంత్రి, హోం మంత్రి రెండు బాధ్యతలూ మీరే పెట్టుకుని ఇలాంటి అరాచకాలకు పాల్పడతారా రేవంత్ రెడ్డి. ఇదేనా మీ ప్రజాస్వామ్యం.. క్రిశాంక్ పై నాన్ బెయిలబుల్ కేసులు ఎలా పెడతారని సాక్షాత్తూ మెజిస్ట్రేట్ పోలీసులను ప్రశ్నించారంటేనే మీ కక్షసాధింపు ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోందన్నారు. అంగన్వాడీ ఫోన్ల కుంభకోణం, టెన్త్ పేపర్ లీక్, హెచ్‌సీయూ గచ్చిబౌలి భూములు, సోమ్ డిస్టిలరీస్ వ్యవహారం, మిస్ వరల్డ్ పోటీల్లో మిస్ ఇంగ్లాండ్ వివాదం..ఇలా ప్రభుత్వ తప్పులను ఎత్తిచూపినందుకే ఆయనపై వరుసగా కేసులు పెట్టారని ఆరోపించారు.భారత పౌరులకు ప్రశ్నించే హక్కు లేదా లగచర్లలో గిరిజనుల పైనా, మెదక్, సంగారెడ్డిలో మా నాయకులపైనా అక్రమ కేసులు బనాయించారు అని ప్రభుత్వంపై మండిపడ్డారు. రేవంత్ రెడ్డి ఇలా కేసులు పెట్టి మళ్లీ గెలుస్తాననుకుంటే అది హిట్లర్ ను మించిన మూర్ఖత్వమే. జూబ్లీహిల్స్ ప్యాలెస్ లో కూర్చుని నేనే రాజు, నేనే మంత్రి అనుకుంటున్నావు. మీ అరాచకాలను గమనిస్తున్న రాష్ట్ర ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. బెంగళూరు నుంచి ప్రైవేట్ హ్యాకర్లను తెచ్చి కమాండ్ కంట్రోల్ రూమ్‌లో కూర్చోబెట్టారు. ప్రతిరోజూ బీఆర్ఎస్ నేతల ఫోన్లను, మా ఇళ్ల ముందున్న సీసీ కెమెరాలను చట్టవ్యతిరేకంగా హ్యాక్ చేస్తున్నారు. మా ఫోన్లు ట్యాప్ చేస్తున్న ఐపీఎస్ అధికారులకు ఇదే మా హెచ్చరిక. మా దగ్గర అన్ని ఆధారాలు ఉన్నాయన్నారు. మేము అధికారంలోకి వచ్చాక రిటైర్ అయినా సరే మిమ్మల్ని ఎక్కడున్నా వదిలిపెట్టం. కచ్చితంగా విచారణ జరిపిస్తాం. చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న ఐపీఎస్ అధికారులకు తగిన మూల్యం తప్పదన్నారు. అప్పుడు మిమ్మల్ని రేవంత్ రెడ్డి కూడా కాపాడలేడు. మీ సొంత డబ్బుతో అడ్వకేట్లను పెట్టుకుని కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తుందని అన్నారు. ఇప్పటికైనా అక్రమ కేసులు బంద్ చేసి, ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు గురించి ఆలోచించు అని హితవు పలికారు. ప్రజలు మెచ్చే పాలన అందించు. క్రిశాంక్ పై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలన్నారు. మళ్లీ పీటీ వారెంట్లు వేసి ఇబ్బంది పెట్టాలని చూస్తే మాత్రం చూస్తూ ఊరుకోం అని రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు.

# అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవం



అందోలు, ఎప్రిల్ 28, (ప్రజా జ్యోతి): జోగిపేట పట్టణంలోని 9,11,12,14,15 అంగన్వాడీ కేంద్రాలలో మంగళవారం వార్షికోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అందోల్ జోగిపేట మున్సిపల్ 2,3 వార్డు కౌన్సిలర్లు కోషికే రాజశేఖర్, మరి అరుణకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడి చిన్నారులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారికి చక్కటి విద్యాబుద్ధులు నేర్పించి ఉన్నత తరగతికి వెళ్లే విధంగా కృషి చేయాలని వారు సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న పౌష్టికాహారాన్ని చిన్నారులకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు తప్పకుండా అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ అమృత వాణి, అంగన్వాడీ టీచర్లు శేఖమ్మ, లలిత, రుక్మిణి, స్వప్న, సుమిత్రమ్మ, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ముత్యాల పోచమ్మ బోనాల ఊరేగింపు నిర్వహణ కృష్ణాపూర్ సర్పంచ్ శశికళ

## - అమ్మ చల్లగా ఉంచమ్మ అనే భక్తి భావంతో ముక్కులు తీర్చుకున్న భక్తులు



కల్హే ర్. 28.ఏప్రిల్. ప్రజా జ్యోతిః సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కలర్ లోని కృష్ణాపూర్ గ్రామంలో ఈరోజు అమ్మలనుగా ఉన్న అమ్మ ముత్యాల పోచమ్మ బోనాల ఊరేగింపును ఘనంగా నిర్వహించారు. స్త్రీ కృష్ణాపూర్ సర్పంచ్ శశికళ అద్వర్యంలో బోనాల ఊరేగింపును నిర్వహించడం జరిగింది ఈ బోనాలకు ప్రత్యేక ఆకర్షణగా పోతరాజు వేషాలు మరియు శివసత్తుల యొక్క నృత్యాలు ఆకట్టుకున్నాయి మహిళా సోదరిమణులు అమ్మవారి భక్తితో బోనాలను తమ తలలపై ఎండను లెక్కచేయకుండా అమ్మవారి యొక్క మొక్కులను చెల్లించుకోవడం జరిగింది ఎట్టి పండుగ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు స్థానిక గ్రామస్తులు స్థానిక ప్రజానాయకులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# వేసవిలో త్రాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

## -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 28:**వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మండలాల ఎంపీడీవోలు, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈలు, ఎంపీఓలు, మున్సిపల్ కమిషనర్, విద్యుత్ తదితర శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మంచినీటి సరఫరా, ఇందిరమ్మ ఇండ్లు, శానిటేషన్, సాదా బైనామాలు, భూభారతి దరఖాస్తుల పరిష్కారం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. మండలాల వారీగా గ్రామాల్లో నీటి సరఫరా పరిస్థితి, అందుబాటులో ఉన్న నీటి వనరులు, మరమ్మతులు అవసరమైన పనులపై వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి నివాస ప్రాంతానికి నిరంతర తాగునీటి సరఫరా జరిగేలా ప్రత్యేక పర్యవేక్షణ చేయాలని సూచించారు. గత వేసవిలో సమస్యలు ఎదురైన ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. చుక్క నీరు కూడా వృథా కాకుండా సమర్థవంతంగా వినియోగించుకోవాలని, ప్రతి ఇంటికి తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని పేర్కొన్నారు.అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుధ్య కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీ పరిధి స్పష్టంగా తెలియజేసేలా సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని ఎంపీడీవోలకు సూచించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని, లబ్ధిదారులను ప్రోత్సహిస్తూ పనులు త్వరగా పూర్తి చేయాలని, బిల్లులు ఆలస్యం లేకుండా చెల్లించేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులకు ఆదేశించారు. సాదా బైనామాలు, భూభారతి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు.విద్యుత్ శాఖకు సంబంధించిన లో వోల్టేజ్, ట్రాన్స్‌ఫార్మర్లు, లైన్ల మరమ్మత్తుల సమస్యలను 15 రోజుల్లోగా పరిష్కరించాలని సూచించారు.అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని తెలిపారు.ఈ సమావేశంలో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉమా హారతి, మున్సిపల్ కమిషనర్ జె. జగ్జీవన్, ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఎంపీఓలు, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.




# కొండాపూర్ క్లస్టర్ ఆధ్వర్యంలో మే డే క్రీడోత్సవాలు

## యువత క్రీడల్లో రాణించాలి. సి.ఐ సుమన్ కుమార్

## మేడే ప్రపంచ కార్మిక దినోత్సవం వర్ధిల్లాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు





**కొండాపూర్ ప్రజా జ్యోతి :** మండల పరిధిలోని మల్కాపూర్ చౌరస్తాలో గల క్రీడా మైదానంలో మేడే క్రీడోత్సవాలను సీఐ సుమన్ కుమార్ ఎస్ఐ సోమేశ్వరి ఈ కార్యక్రానికి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు రోజు వీధుల్లో మునిగిపోయి ఒత్తిడికి లోనవుతుంటారు అప్పుడప్పుడు ఆటలు ఆడడం ఆరోగ్యానికి ఎంతో ఉపయోగకరము మేడే ప్రపంచ కార్మికుల దినోత్సవం 8 గంటల పని దినాన్ని కొట్లాడి సాధించుకున్న రోజు శ్రామికులు శ్రమనే సంపద మూలమని దేశ శ్రామికులే పాత్ర కీలకంగా పోషించిందని శ్రమ సంస్కృతిని గౌరవిద్దామని కార్మికుల హక్కుల భద్రత రక్షణ కవచంగా యూనియన్ సహకారాలు అండదండలుగా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాగా రెడ్డి, రాందాస్,రామ్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సురేష్,బీరయ్య, వెంకట్ రెడ్డి,దశరథ కే రాజయ్య పాల్గొన్నారు.

# మంజీర డ్యాంలో విషాదం సరదా కోసం ఈతకు వెళ్లి యువకుడు మృతి




**ప్రజా జ్యోతి సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్ :** సంగారెడ్డి జిల్లా మంజీర డ్యాం వద్ద విషాదం చోటుచేసుకుంది. ఈత కోసం వెళ్లిన ఓ యువకుడు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు ఏలూరు జిల్లాకు చెందిన గల్లంకి గణేష్‌గా గుర్తించారు.ఏలూరు జిల్లాకు చెందిన 25 ఏళ్ల గల్లంకి గణేష్, పాతా మైలారంలోని సోలాన్ కోర్ ఫార్మా కంపెనీలో పనిచేస్తూ ఇస్నాపూర్ గ్రామంలో నివసిస్తున్నాడు. ఆదివారం (తేదీ 26.04.26) మధ్యాహ్నం సుమారు 12:30 గంటల సమయంలో తన స్నేహితులతో కలిసి సరదాగా గడిపేందుకు మంజీర డ్యాం వద్దకు వచ్చాడు. అందరూ కలిసి డ్యాం పరిసరాల్లో సేదతీరుతుండగా, సాయంత్రం 3:30 గంటల సమయంలో గణేష్ హఠాత్తుగా కనిపించకుండా పోయాడు. స్నేహితులు చుట్టుపక్కల వెతికినప్పటికీ ఆచూకీ లభించకపోవడంతో వారు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే గాలింపు చర్యలు చేపట్టారు. అయితే రాత్రి కావడంతో గాలింపునకు ఆటంకం ఏర్పడింది. మరుసటి రోజు ఉదయం పోలీసులు గజ ఈతగాళ్ల సహాయంతో డ్యాం నీటిలో గాలించగా గణేష్ మృతదేహం బయటపడింది. మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అనంతరం చట్టపరమైన ప్రక్రియ పూర్తి చేసి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు గణేష్ కుటుంబంలో ఈ వార్త తీవ్ర విషాదాన్ని నింపింది.?చెరువులు, డ్యామ్‌ల వద్దకు వెళ్లేటప్పుడు యువత అప్రమత్తంగా ఉండాలని, నీటి లోతు తెలియకుండా లోపలికి వెళ్లడం ప్రమాదకరమని పోలీసులు ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి

## -జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఏప్రిల్ 28:** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.మంగళవారం నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి నిర్వహణ విధానాన్ని సమగ్రంగా పరిశీలించారు. రిజిస్టర్లు తనిఖీ చేయడంతో పాటు ల్యాబ్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ నేరుగా మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరా తీశారు. గర్భిణులతో ప్రత్యేకంగా మాట్లాడి, వారికి అందుతున్న వైద్య సేవలు, పరీక్షలు క్రమం తప్పకుండా జరుగుతున్నాయా అనే అంశాలను తెలుసుకున్నారు.ఆసుపత్రిలో డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారా, అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయా అనే విషయాలపై సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు మరియు ఇతర అత్యవసర మందులు అందుబాటులో ఉన్నాయని మెడికల్ ఆఫీసర్ వివరించారు.ప్రతి రోజు ఇన్‌పేషెంట్స్, ఔట్‌పేషెంట్స్ సంఖ్య, గర్భిణీల చెకప్‌లు, అందుబాటులో ఉన్న పరీక్షలు, ప్రతి నెల జరిగే ప్రసవాల సంఖ్య తదితర అంశాలపై వివరాలు సేకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించి ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలన్నారు. ముఖ్యంగా సాధారణ ప్రసవాల సంఖ్య పెరిగేలా వైద్యులు కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఉమా హారతి, ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్ తదితరులు పాల్గొన్నారు.




# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలతోనే రైతులకు సరైన మద్దతు ధర

## -వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి



**అందోలు, ఏప్రిల్28, (ప్రజాజ్యోతి):** రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వ కొనుగోలు సెంటర్ల ద్వారానే రైతులకు సరైన మద్దతు ధర లభిస్తుందని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి అన్నారు. మంగళవారం ఐకెపి ఆధ్వర్యంలో మండల పరిధిలోని మాసాన్ పల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు ఈరోజు మండల పరిధిలో పలు కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులు పొందాలంటే పండించిన పంటను దళారులకు అమ్ముకోవద్దని, ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన కొనుగోలు సెంటర్ల ద్వారా మాత్రమే తమ ధాన్యాన్ని అమ్ముకోవాలని సూచించారు. తాలు, తేమ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు సెంటర్ల వద్దకు తీసుకువచ్చి ఏ గ్రేడ్ ధర పొందాలన్నారు. సన్నాలు పండించిన రైతులకు మద్దతు ధరపై అదనంగా 500 రూపాయల బోనస్ ను ప్రజాప్రభుత్వం అందిస్తుందని అన్నారు. కార్యక్రమంలో అందోలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివరాజ్, సర్పంచ్ సత్యనారయణ, ఉప సర్పంచ్ రొయ్యల రాజు, కాంగ్రెస్ నాయకులు పోతుగంటి కృష్ణ, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బంటు రాజు, కాంగ్రెస్ నాయకులు పోతిరెడ్డిపల్లి అశోక్, మాసాన్ పల్లి గ్రామ వార్డు మెంబర్లు, ఏపిఎం దేవేందర్, సి సి రాములు, వివో ఏ లాయకలి, కమిటీ మెంబర్ మంజుల, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులక సన్మానించిన

**మైనార్టీ టేమ్రిస్ కళాశాల సెక్రటరీ.బి. షఫీఉల్లా)**



**కల్హే ర్. 28.ఏప్రిల్. ప్రజా జ్యోతి:** తెలంగాణ మైనారిటీల సంక్షేమ శాఖకు ప్రభుత్వ కార్యదర్శి. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మూడో స్థానానికి ర్యాంక్ సాధించిన విద్యార్థులకు సన్మానించిన సెక్రటరీ. సన్మానం పొందిన వారిలో ర తెలంగాణ రాష్ట్రంలోని సంగారెడ్డి జిల్లా అయినా నారాయణఖేడ్ కి నియోజకవర్గం లోనిమైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ఇన్స్టిట్యూషన్స్సొసైటీ(తమ్రీన్) సెక్రటరీగామైనారిటీ గురుకులాల చెందిన విద్యార్థులు రాష్ట్రంలో బైపీసీ మరియు ఎంపీసీలో రాష్ట్ర మూడవ ర్యాంకు సాధించిన విద్యార్థులకు ఫారెస్ట్ యూనివర్సిటీలో ప్రత్యేకంగా సన్మానించారు కళాశాల ప్రిన్సిపాల్ డి మంజుల మరియు పాఠశాల కు చెందిన. కల్హే ర్. మండలానికి చెందిన విద్యార్థిని.ఆమేనా తబస్సుమ్. 1000/994. సాధించిన విద్యార్థినికి మరియు ఇతర విద్యార్థులకు ప్రత్యేక సన్మానం చేసి మైనార్టీ విద్యార్థుల కొరకు కృషి చేస్తున్న ప్రిన్సిపాల్ గారికి మరియు కష్టపడి చదివిన విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు మైనార్టీ కళాశాల సెక్రటరీ షెడ్యూల్లో తెలిపారు ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు కష్టపడి రాష్ట్రంలో ఉన్న తెలంగాణ మైనార్టీ పాఠశాలలలో గురుకులంలో చేర్పించాలని తెలిపారు.తెలంగాణలో 200కి పైగా మైనారిటీ గురుకులాలు (తమ్రేయిస్ ) ఉన్నాయి, ఇవి 5వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్య అందిస్తాయి. 75% మైనారిటీలకు, 25% ఇతరులకు సీట్లు కేటాయించబడతాయి; ఐ. ఐ. టీ. జే ఈ ఈ నీట్ , సీ. ఏ వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్, వొకేషనల్ కోర్సులు అందిస్తారు. ఇటీవల 3,488 ఉద్యోగాలు ఔట్సోర్సింగ్ ద్వారా భర్తీ చేసి, సిబ్బంది కొరతను పరిష్కరించారు.

# దలారులను నమ్మి రైతులు ధాన్యం బయట అమ్ముకోవద్దు

**-'ఎ' గ్రేడ్ ధర ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలతోనే సాధ్యం**

**-జోగిపేట వద్ద కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి**

**అందోలు, ఎప్రిల్28, (ప్రజాజ్యోతి):** రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులను నమ్మి బయట తక్కువ ధరకు అమ్ముకొని మోసపోవద్దని జోగిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. జోగిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జగన్మోహన్ రెడ్డి, జిల్లా సహకార అధికారి కిరణ్ కుమార్, పర్సన్ ఇంచార్జ్ వినయ్ కుమార్ లతో కలిసి పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వడ్ల కొనుగోలు కేంద్రంను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దొడ్డు వడ్లు ఏ గ్రేడ్ రకానికి రూ.2389, సాధారణ రకానికి 2369 పైరభుత్వం అందిస్తుందని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందిస్తుందని తెలిపారు. రైతులు పండించిన పంటలో తాలు లేకుండా చేసి అమ్మడం ద్వారా మిల్లర్లు తరుగు తీసే అవకాశం ఉండదన్నారు. కాబట్టి రైతులు తరుగు నష్టాన్ని నివారించుకునేందుకు మార్కెట్ పరిధిలో అందుబాటులో ఉన్న ధాన్యం నుంచి తాలును వేరు చేసే అధునాతన యంత్రాన్ని ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవలో జోగిపేట మార్కెట్



కమిటీ కార్యదర్శి సునీల్ కుమార్, ఎఓ శ్రీహరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పి. నాగరాజు, బిక్షపతి, మొహమ్మద్ ఫరుక్ అలీ, మూడవ వార్డ్ కౌన్సిలర్ ఎం. అరుణ కుమారి, పిఎసిఎస్ మాజీ చైర్మెన్ జి. నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బి.శివరాజ్, నాయకులు పి.మధుసూదన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, పిఎసిఎస్ సిబ్బంది భరత్, అంబయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రంగనాయక స్వామి కళ్యాణం

**- మారు మ్రోగిన గోవిందా నామస్మరణం**





**కొల్చారం (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 28 :** మండలంలోని రంగంపేటలో కొలువైన శ్రీ భూనీలా సమేత రంగనాయక స్వామి పంచాహ్నిక కళ్యాణ, రథోత్సవ వేడుకలు గత మూడు రోజుల నుండి వైభవంగా కొనసాగుతూ వస్తున్నాయి.వేడుకల్లో మూడవరోజు మంగళవారం స్వామి వారి కళ్యాణం వేడుకలను వైభవంగా నిర్వహించారు.ఆలయ మంటపంలో రంగనాయక స్వామి,లక్ష్మీదేవి,భూదేవి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించా రు.తిరుమల తిరుపతి దేవస్థానానికి చెందిన వేద పండితులు విచ్చేసి కళ్యాణ వేడుకలను వేదమంత్రోచ్ఛరణల మధ్య,భక్తుల గోవింద



నామాలతో వేడుకగా నిర్వహించారు.అనంతరం అమ్మవారికి ,స్వామివారికి భక్తులుఒడిబియ్యాన్ని,మొక్కలను చెల్లించుకున్నా రు.తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు.రాత్రి స్వామివారికి హనుమంత వాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అరిగె స్వర్ణలత విజయ్ కుమార్,ఆలయ అభివృద్ధి సమితి సభ్యులు బండి పోచయ్య, బొద్దుల వెంకటనారాయణ, కామిని శ్రీనివాస్ ,ప్రభాకర్, రమేష్ బాబు, విజయ్ కుమార్, వీరేశం, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు

**-మెదక్ ఆర్డీవో రమాదేవి**





**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 28 :** జిల్లాలో సరిపడ పెట్రోల్, డీజిల్ నిల్వలు ఉన్నాయని ఆర్డీవో రమాదేవి తెలిపారు.మంగళవారం మెదక్ పట్టణంలోని శ్రీనివాస పెట్రోల్ పంపును తహసిల్దార్ లక్ష్మణ్ బాబుతో పరిశీలించడం జరిగినది. అదే సమయంలో 12000 లీ. ఆయిల్ ట్యాంకర్ (8000-పెట్రోల్,4000-డీజిల్) రావడం జరిగినది.ప్రస్తుత పెట్రోల్ నిల్వ : 29,232 లీ ఉన్నాయన్నారు.ప్రస్తుత డీజిల్ నిల్వ : 26,667 లీ. నిల్వ ఉన్నాయని,ప్రస్తుతం సరిపడా పెట్రోల్ మరియు డీజిల్ లభ్యత కలదు. కావున ఇట్టి విషయాన్ని వినియోగదారులు గమనించి కలత చెందే అవసరం లేదని కోరడం జరిగినది.అనంతరం మెదక్ మండలం రాజ్ పల్లి లోని పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించడం జరిగినది. గన్ని సంచుల వివరాలు, తాగునీటి సౌకర్యం గురించి సిబ్బందిని అడిగి తెలుసుకోవడం జరిగినది. కాగా ఇప్పటి వరకు 1200 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేశామని సిబ్బంది తెలిపారు. ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలని ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు.

# మహిళా, బాలల చట్టాల పై విద్యార్థులకు అవగాహన

**సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలి**

**భరోసా కోఆర్డినేటర్ సౌమ్య**



**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 28 :** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా భరోసా సెంటర్ ఆధ్వర్యంలో ఐ డ్రీమ్ కంప్యూటర్ ఇన్స్టిట్యూట్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు ఉత్సాహంగా హాజరై, చట్టాలపై, తమ హక్కులపై, వ్యక్తిగత భద్రతపై అవగాహన పొందారు.ఈ సందర్భంగా భరోసా కోఆర్డినేటర్ సౌమ్య మాట్లాడుతూ, విద్యార్థులు తమ హక్కులు, చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బాల్య వివాహ నిషేధ చట్టం వంటి అంశాలపై ప్రతి విద్యార్థి అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ఎలాంటి వేధింపులు, అనుచిత సంఘటనలు ఎదురైనా భయపడకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని కోరారు.చిన్నారులపై లైంగిక వేధింపులు, దాడులు వంటి నేరాల నుంచి రక్షణ కల్పించేందుకు పోక్సో చట్టం అమల్లో ఉందని వివరించారు. బాల్య వివాహం చట్టరీత్యా నేరమని, అలాంటి ఘటనలు తెలిసినా సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.లింగ వివక్షత పై మాట్లాడుతూ, అమ్మాయిలు, అబ్బాయిలకు సమాన హక్కులు ఉన్నాయని, విద్య, ఉద్యోగం, అవకాశాలు, గౌరవం విషయంలో ఎటువంటి తేడా ఉండకూడదని పేర్కొన్నారు. ప్రతి బాలుడికి విద్య, ఆరోగ్యం, రక్షణ, ప్రేమ, గౌరవంతో జీవించే హక్కు ఉందని తెలిపారు.అపరిచితులతో జాగ్రత్తగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని, ప్రమాద పరిస్థితుల్లో వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా వినియోగంలో అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో భరోసా టీమ్ సభ్యులు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థులు చురుకుగా పాల్గొని పలు సందేహాలను అడిగి నివృత్తి చేసుకున్నారు.

# పంట మార్పిడి విధానంతోనే అధిక దిగుబడి

**-ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవ్రేత్తలు వెంకటేష్, ఆకాష్**

**-వట్పల్లి రైతులతో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' ప్రొగ్రాం**



**అందోలు, ఎప్రిల్28, (ప్రజాజ్యోతి):**
పంట మార్పిడి విధానంతోనే అధిక దిగుబడి సాధించవచ్చు అని ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు వెంకటేష్ ఆకాశలు అన్నారు. జయశంకర్ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు వెంకటేష్, ఆకాష్ లు మంగళవారం వట్పల్లి రైతులతో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పంట పొలాల్లో పర్యటించి రైతులతో ముఖాముఖిగా మాట్లాడి, వ్యవసాయంలోని మేలుకువల గురించి రైతులకు వివరించి చెప్పారు. అధిక యూరియా వాడటం వల్ల కలిగే నష్టాలు, పంట మార్పిడి ఆవశ్యకత, అధిక సాంద్రత పత్తి సాగు విధానం మరియు సమగ్ర సస్యరక్షణ గురించి రైతులకు వివరించారు. ముఖ్యంగా పంట మార్పిడి చేయడం ద్వారా రైతులు తమ పంట పొలాల్లో పండించే పంటలను పాడు చేసే చీడపీడల బాధ తగ్గుతుందని, తద్వారా దిగుబడి కూడా పెరుగుతుందని సూచించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రవీందర్, ఏఈఓ కళ్యాణ్, పంచాయతీ సెక్రెటరీ రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ గురు చరణం, వేద సీడ్ కంపెనీ ప్రతినిధి బాలాజీ, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# రసాయన సాగుతో నష్టమే సేంద్రియమే మిన్న

**- యూరియా వాడకం తగ్గించాలి శాస్త్రవేత్త డాక్టర్ పుష్పవల్లి**

**- కన్నవరంలో రైతులకు అవగాహన సదస్సు**




**కౌడిపల్లి ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):**
వ్యవసాయంలో ఖర్చులు తగ్గించుకుని, లాభాలు గడించాలంటే రైతులు తప్పనిసరిగా సేంద్రియ సాగు వైపు మళ్లాలని పీజేటీఎస్ఏయూ వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పవల్లి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కన్నవరం గ్రామంలో 'రైతుల ముంగిటకు శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సాగులో విచక్షణారహితంగా యూరియా, ఇతర రసాయన ఎరువులు వాడటం వల్ల పెట్టుబడి పెరగడమే కాకుండా భూమి నిస్సారమవుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. సమతుల్య ఎరువుల వినియోగం, జీవ ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు. అలాగే, ఒకే రకమైన పంట వేయకుండా పంట మార్పిడి చేపట్టాలని, నీటి వినియోగంలో పొదుపు పాటించాలని సూచించారు. మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వరి రకాలను సాగు చేయడం ద్వారానే అన్నదాతలకు ఆర్థికంగా మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాములు, ఉప సర్పంచ్ అనిల్, ఏఈఓ గౌతమి, వార్డు సభ్యులు మరియు రైతులు పాల్గొన్నారు.

# వేప చెట్టు లాభాలు అనేకం చల్లదనానికి మారుపేరు చర్మ సౌంధ్యారానికి మొదటి మెట్టు వేప చెట్టు




**కల్వ్ ర్. 28.ఏప్రిల్.ట ప్రజా జ్యోతిః**
వేప చెట్టు నూనె ద్వారా గింజల ద్వారా బెరడు ద్వారా సేంద్రియ ఎరువుగా ఉపయోగించవచ్చు

**వేప చెట్టు ఆయుర్వేదంలో సర్వరోగ నివారిణిగా పరిగణించబడుతుంది** , దాని ఆకులు, విత్తనాలు, పూలు, బెరడు అనేక ఆరోగ్య సమస్యలకు ఔషధంగా ఉపయోగపడతాయి.

**వేప చెట్టు ఉపయోగాలు** :వేప చెట్టు పూర్తి చెట్టు ఔషధ గుణాలతో కూడినది, దీనిని చర్మరోగాలు, జ్వరం, మధుమేహం, కాలేయ సమస్యలు, పేగు పురుగులు, కడుపు అల్సర్ల చికిత్సకు ఉపయోగిస్తారు.వ్యవస్తాయంలో వేప పిండి, నూనె, ఆకులు పురుగు నిరోధకాలుగా పనిచేస్తాయి; ఉదాహరణకు, పంటల్లో పురుగులను అరికట్టడానికి ఎకరానికి 50-200 కేజీల వేప పిండి వాడతారు.

ఇంటి చుట్టూ వేప చెట్లు నాటితే చుట్టుపక్కల వాతావరణం శుభ్రంగా ఉంటుంది, దుర్గంధాలు తొలగుతాయి.

**వేప ఆకు లాభాలు** :వేప ఆకులు యాంటీ-బాక్టీరియల్, యాంటీ-ఫంగల్ గుణాలతో మొటిమలు, దద్దుర్లు, చర్మ ఇన్ఫెక్షన్లను నివారిస్తాయి; పేస్ట్ రాస్తే చర్మం మృదువుగా మారుతుంది.రోజూ వేప ఆకుల టీ లేదా రసం తాగితే రోగనిరోధక శక్తి పెరుగుతుంది, జీర్ణక్రియ మెరుగుపడుతుంది, విషపదార్థాలు బయటపడతాయి.షుగర్, కడుపు సమస్యలు, చుండ్రు, పేలు తగ్గించడానికి కూడా ఉపయోగకరం.విత్తనాల లాభాలువేప విత్తనాల నుండి తీసిన నూనె క్రిమిసంహారి, పురుగు మందుగా పనిచేస్తుంది; పంటల్లో తెగులు, చీడపీడలను నివారిస్తుంది.విత్తనాలు (చిగుళ్లు) తింటే పేగు పురుగులు చనిపోతాయి, పళ్లు దృఢంగా ఉంటాయి, షుగర్ నియంత్రణకు సహాయపడతాయి.

**వేప పిండి (విత్తనాల నుండి )**: ఎరువుగా, పురుగు నిరోధకంగా పంటల సాగులో వాడతారు, నత్రజని ఆదా చేస్తుంది.?వేప విత్తనాల నూనె (నీమ్ ఆయిల్) ఆయుర్వేదం, చర్మ సంరక్షణ, వ్యవసాయంలో విస్తృతంగా ఉపయోగపడుతుంది, దీనిలో నింబిడిన్, అజాడిరాక్టిన్ వంటి యాంటీ-బాక్టీరియల్, యాంటీ-ఫంగల్ బయోఆక్టివ్ కలిగి ఉంటాయి.చర్మ ఆరోగ్య లాభాలువేప నూనె మొటిమలు, దద్దుర్లు, చర్మ ఇన్ఫెక్షన్లను నివారిస్తుంది, బ్యాక్టీరియా, ఫంగస్ పెరిగకుండా చేస్తుంది; దీన్ని పేస్ట్‌గా వాడితే చర్మం మృదువుగా, ఎలాస్టిక్‌గా మారుతుంది.పస్సులు, తామర, సోరియాసిస్, గాయాల చికిత్సకు గొప్పది, ఎరుపు, వాపులను తగ్గిస్తుంది.అన్ని చర్మ రకాలకు సురక్షితం, జిడ్డుగా చేయదు.వ్యవసాయ ఉపయోగాలుసేంద్రీయ రైతులు పురుగులు, తెగుళ్ళు (దోమలు, చీమలు, బొద్దింకలు, చీడపీడలు) నియంత్రణకు వాడతారు; పర్యావరణానికి హాని లేకుండా పంటలను కాపాడుతుంది.

**పంటలపై స్ప్రే చేస్తే పురుగుః** మందుల అవసరం తగ్గుతుంది, భూమి-జల వనరులు కలుషితం కావు.ఇతర లాభాలుజుట్టు రాలడం, చుండ్రు తగ్గించి వెంట్రుకలు బలపడిపోతాయి; తలకు మసాజ్ చేస్తే మంచితను.క్రిమి సంహారకంగా ఇంటి పురుగులను తొలగిస్తుంది, గర్భనిరోధక గుణాలు కలిగి ఉంది.వేప నూనె సాధారణంగా సురక్షితమే అయినప్పటికీ, అధిక మోతాదులో లేదా తప్పుగా ఉపయోగిస్తే కొన్ని దుష్ప్రభావాలు కలగవచ్చు.చర్మ సంబంధిత దుష్ప్రభావాలుప్రారంభంలో కొందరిలో చర్మం ఎర్రబడటం, దురదలు, దట్టంగా మారడం లేదా అలర్జీ ప్రతిచర్యలు (చిత్తడి, దురదలు) కనిపించవచ్చు, ముఖ్యంగా సున్నిత చర్మం ఉన్నవారిలో; ప్యాచ్ టెస్ట్ చేయాలి.అధికంగా వాడితే చర్మం జిడ్డుగా మారవచ్చు, కళ్ళలోకి వెళ్లకూడదు.

**ఆంతరిక ఉపయోగ హెచ్చరికలు** :తాగితే ఉదర సమస్యలు (వాంతులు, విరేచనాలు), కాలేయ డ్యామేజ్,.), పిల్లలకు నిషేధం.అజాడిరాక్టిన్ వంటి మందులు ప్రయోగాలపై ప్రభావితం చేయవచ్చు.ఇతర జాగ్రత్తలువైద్య సలహా తీసుకుని మాత్రమే ఉపయోగించండి, ముఖ్యంగా ఔషధాలు తింటున్నవారు లేదా శస్త్రచికిత్స చేయించుకోవువారు.

**వేప (నీమ్) ఉత్పత్తుల వ్యాపారంలో విస్తృత ఉపయోగాలు ఉన్నాయిః**ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయం, కాస్మెటిక్స్, ఔషధాలు, పర్యావరణ స్నేహపూర్వక ఉత్పత్తుల్లో.వ్యవసాయ రంగంలోవేప విత్తనాల నూనె, పిండి పురుగు మందులు, సేంద్రీయ ఎరువులుగా విక్రయిస్తారు; రైతులకు పురుగులను నియంత్రించడానికి, పంటల దిగుబడి పెంచడానికి ఉపయోగపడతాయి.ఇండియాలో వేప ఆయిల్ ఎగుమతులు పెరుగుతున్నాయి, వ్యవసాయ కంపెనీలు (బేయర్, ఇతరాలు) దీన్ని ప్రమోట్ చేస్తున్నాయి.కాస్మెటిక్స్ ఽ హెల్త్ ప్రొడక్ట్స్వేప నూనె చర్మ సంరక్షణ, జుట్టు శాంపూలు, సబ్బులు, మొటిమలు నివారణ క్రీమ్‌లలో ముఖ్య ఘటకం; పటాంజలి, హిమాలయా వంటి బ్రాండ్లు వాడతాయి.హెర్బల్ సప్లిమెంట్స్, టీలు, క్యాప్సూల్స్ తయారు చేసి విక్రయిస్తారు.ఇతర వ్యాపార ఉపయోగాలుఇంటి పురుగు సంహారకాలు (స్ప్రేలు, కాయిల్స్), ఆయుర్వేద ఔషధాలు, డెంటల్ ప్రొడక్ట్స్‌లో వాడతారు; చిన్న తపాలాలు, ఎగుమతి వ్యాపారాలకు అవకాశాలు ఎక్కువ.వేప చెట్ల పెంపకం, ప్రాసెసింగ్ యూనిట్లు లాభదాయకం, ప్రభుత్వ సబ్సిడీలు లభిస్తాయి.వేప (నీమ్) ఉత్పత్తుల వ్యాపారంలో విస్తృత ఉపయోగాలు ఉన్నాయి.

**, ముఖ్యంగా సేంద్రీయ వ్యవసాయంః** కాస్మెటిక్స్, ఔషధాలు, పర్యావరణ స్నేహపూర్వక ఉత్పత్తుల్లో.వ్యవసాయ రంగంలోవేప విత్తనాల నూనె, పిండి పురుగు మందులు, సేంద్రీయ ఎరువులుగా విక్రయిస్తారు; రైతులకు పురుగులను నియంత్రించడానికి, పంటల దిగుబడి పెంచడానికి ఉపయోగపడతాయి.

**ఇండియాలో వేప ఆయిల్** :ఎగుమతులు పెరుగుతున్నాయి, వ్యవసాయ కంపెనీలు (బేయర్, ఇతరాలు) దీన్ని ప్రమోట్ చేస్తున్నాయి.

కాస్మెటిక్స్ ఽ హెల్త్ ప్రొడక్ట్స్వేప నూనె చర్మ సంరక్షణ, జుట్టు శాంపూలు, సబ్బులు, మొటిమలు నివారణ క్రీమ్‌లలో ముఖ్య ఘటకం; పటాంజలి, హిమాలయా వంటి బ్రాండ్లు వాడతాయి.హెర్బల్ సప్లిమెంట్స్, టీలు, క్యాప్సూల్స్ తయారు చేసి విక్రయిస్తారు.ఇతర వ్యాపార ఉపయోగాలుఇంటి పురుగు సంహారకాలు (స్ప్రేలు, కాయిల్స్), ఆయుర్వేద ఔషధాలు, డెంటల్ ప్రొడక్ట్స్‌లో వాడతారు; చిన్న తపాలాలు, ఎగుమతి వ్యాపారాలకు అవకాశాలు ఎక్కువ.వేప చెట్ల పెంపకం, ప్రాసెసింగ్ యూనిట్లు లాభదాయకం, ప్రభుత్వ సబ్సిడీలు లభిస్తాయి. సంపూర్ణ ఆరోగ్యానికి కలుషితం లేని ఆక్సిజన్ అందించే అత్యుత్తమ వృక్షం ద్వీప వృక్షం దాని యొక్క లాభాలు అనేకం కావున ప్రతి ఒక్కరు సాధ్యమైనంత వరకు చెట్లను నాటించండి చెట్లను పెంచండి అడవిని రక్షించండి వచ్చి తరానికి మంచి ఆయురారోగ్యాలు ఇవ్వడానికి ముందుండి చెట్లను పెంచి బాధ్యత తీసుకోవాలి ప్రత్యేక రక్షణ కొరకు రాష్ట్ర ప్రభుత్వం మరియు అడవి శాఖ వారు అనుమతి లేనిది ఎలాంటి చెట్లను కూడా కొట్టివేయకూడదని ప్రత్యేక ఆచరణ అమలు చేయాలని ప్రజలు కోరుతున్నారు.



# బాల్యవివాహం బతుకు ఆగం

**- బాల్య వివాహాలు రహిత జిల్లాగా మెదక్ ను తీర్చిదిద్దాలి**

**-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్**





**మెదక్ (ప్రజాజ్యోతి ) ఏప్రిల్ 28 :**
ప్రజాపాలనబి 99 రోజుల ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా మెదక్ పట్టణం రాందాస్ చౌరస్తాలో మహిళా,శిశు, దివ్యాంగుల, మరియు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బాల్యవివాహం బతుకు ఆగం అనే నినాదంతో రాందాస్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు.. ఈ కార్యక్రమానికి మెదక్ అదనపు కలెక్టర్ నాగేష్ మెదక్ మున్సిపల్ చైర్మన్ రాధిక భూపతి రాజు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాల్య వివాహాన్ని ఆపి ఆరోగ్యకరమైన, విద్యావంతమైన సురక్షిత సమాజాన్ని నిర్మించాలని మెదక్ అదనపు కలెక్టర్ నగేష్ సూచించారు.. బాలికల సంరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అనేక చట్టాలు హక్కులు తీసుకువచ్చిందని వాటిని సద్వినిగం చేసుకోవాలని కోరారు అనంతరం బాల్యవివాహాలను రద్దు చేయాలని ప్రతిజ్ఞ చేశారు..బాల్య వివాహాల నివారణకు ప్రతి ఒక్కరికి సంపూర్ణ అవగాహన కల్పించాలని బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి హేమ భార్గవి,డీ.ఎఫ్.ఓ జోజి, జిల్లా రవాణా శాఖ అధికారి వెంకటస్వామి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శ్రీరామ్, డీఈఓ విజయ, యువజన క్రీడల నిర్వహణ అధికారి రమేష్ ఇతర శాఖల జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు వార్డు కౌన్సిలర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉత్సవాలకు సిద్ధమైన స్వయంభూ కూర్మ నరసింహ స్వామి క్షేత్రం

**ఏప్రిల్ 29, 30 తేదీల్లో రెండు రోజులపాటు కళ్యాణ వేడుకలు**





**తూప్రాన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 28:**
తూప్రాన్ మున్సిపల్ కేంద్రంలోని కిష్టాపూర్ రోడ్డులో ఉన్న శ్రీ కూర్మ నరసింహ స్వామి దేవాలయం ఉత్సవాల కోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి. స్వామివారి జయంతి సందర్భంగా ఈ నెల 29, 30 తేదీలలో రెండు రోజులు ప్రత్యేక కార్యక్రమాలతో కళ్యాణ మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు పూర్తి చేసింది.శతాబ్దాల చరిత్ర కలిగిన ఈ స్వయంభూ క్షేత్రం తన ప్రత్యేకతతో భక్తులను ఆకర్షిస్తోంది. ఉత్తర--దక్షిణ దిశల్లో వెలసిన స్వామివారిని దర్శించుకోవడానికి దూరదూరాల నుంచి భక్తులు తరలివస్తున్నారు. మనసారా కోరుకున్న వరాలను అనుగ్రహించే దేవుడిగా నరసింహ స్వామికి విశేష భక్తి విశ్వాసం ఉంది.ఈ సందర్భంగా రెండు రోజులపాటు సుదర్శన హోమం, స్వామివారి కళ్యాణం, ఓడిబియ్యం, అన్నప్రసాద పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. తూప్రాన్ పరిసర ప్రాంతాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని, స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి,ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

## చికాగో పోరాట అమరవీరుల స్ఫూర్తితో హక్కులకై పోరాడుదాం

**-టియుసిఐ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి**

**కొత్తగూడ ఏప్రిల్ 28 ప్రజాజ్యోతిః**
చికాగో అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వర్గం తమ హక్కుల సాధనకై ఐక్యంగా పోరాడాలని ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి పిలుపునిచ్చారు. 140వ మేడే వేడుకల సందర్భంగా జిల్లాలోని కొత్తగూడ, పోగుళ్లపెల్లి, ఓటాయి తదితర గ్రామాల్లో మాట్లాడుతూ కార్మికులకు మేడే ప్రాముఖ్యతను వివరించారు. ప్రాణత్యాగాలు, సుదీర్ఘ ఉద్యమాలతో సాధించుకున్న కార్మిక హక్కులను కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కాలరాస్తోందని రవి విమర్శించారు. బ్రిటిష్ కాలంలోనే సాధించుకున్న కనీస వేతనాలు, సంఘం పెట్టుకునే హక్కులను ప్రస్తుత పాలకులు రద్దు చేస్తున్నారని మండిపడ్డారు. కార్మికులను కట్టుబానిసలుగా మార్చేలా ఉన్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, ఇందుకోసం కార్మికవర్గం మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని కోరారు. కేంద్రం తెచ్చిన ఈ నల్ల చట్టాలను (లేబర్ కోడ్స్) తెలంగాణలో అమలు చేయబోమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం అసెంబ్లీలో తక్షణమే తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు.

## మురిసే బాల్యం విరిసే భవిష్యత్తు



**నర్సాపూర్, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** బాల్యం నిర్మలంగా ఉన్నప్పుడే దేశ భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని డీఆర్‌డీఓ శ్రీనివాస్, మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీ రాజు యాదవ్ ఉద్ఘాటించారు. మంగళవారం పట్టణంలో 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో బాలల భద్రతా వారోత్సవాలు నిర్వహించారు. ముందుగా చిల్డ్రన్ పార్క్ వద్ద అధికారులు, చిన్నారులు మానవహారం చేపట్టి 'బాల్య వివాహం – బతుకు ఆగం' అంటూ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం రైతు వేదికలో జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ.. డ్రగ్స్, సెల్‌ఫోన్ వ్యసనాల బారిన పడకుండా విద్యార్థులు జాగ్రత్త వహించాలని, నాణ్యమైన విద్యతో 2047 విజన్ దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. సీఐ జాన్ రెడ్డి, ఎస్ఐ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ.. బాలల రక్షణలో పోలీసు శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందని భరోసా ఇచ్చారు. ఇదే వేదికపై అనాథ పిల్లల నుంచి సర్టిఫికెట్ల కొరకు దరఖాస్తులను స్వీకరించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్లు రఘువరన్, సాయి దీప్తి, ఎంఈఓ తారా సింగ్, ఏపీఎం సంగమేశ్వర్, కౌన్సిలర్ సుధీర్ గౌడ్, సూపర్‌వైజర్లు శివకుమారి, సంతోషి మాత, మెహతా, మెప్మా సిబ్బంది, డ్వాక్రా సీసీలు, కిశోర బాలికలు, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



## ఇద్దరు కొడుకులకు ఉరివేసి తండ్రి ఆత్మహత్య

**తొర్రూరు పట్టణశివారులో దారుణఘటన**

**తొర్రూరు, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి ):**
తొర్రూరు పట్టణ శివారులోసోమవారం రాత్రి దారుణ ఘటన చోటుచేసుకుంది.తొర్రూర్ మండలం అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర గుంశావలి (30)అనే వ్యక్తి కుటుంబ కలహాల కారణంగా తీవ్ర మనస్థాపానికి గురై, తన ఇద్దరు కొడుకులైన కిన్నెర విలాస్ (5) కిన్నెర వికేష్ (3)ఉరివేసి అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి. అమ్మాపురం గ్రామానికి చెందిన కిన్నెర గుంశావళి మెకానిక్ పనిచేస్తూ జీవన కొనసాగించేవాడు. ఇటీవల కాలంలో అతను మద్యానికి బానిస అయ్యి తరచు తన భార్యతో గొడవ పడుతూ ఉండేవాడు. ఇటీవల కుటుంబంలో కలహాలు అధికం కావడంతో జీవితంపై అభివృద్ధి చెంది సోమవారం తన ఇద్దరు కొడుకులు తీసుకొని అమ్మాపురం గ్రామం నుండి తొర్రూరు పట్టణ శివారు వ్యవసాయ మార్కెట్ సమీపానికి వెళ్లి ఆ ప్రాంతంలోని చెట్ల మధ్యలో ఒక చెట్టుకు తన ఇద్దరు కొడుకులకు ఉరివేసి తాను కూడా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం ఉదయం పశువుల కాపరులు వీరిని గుర్తించి పోలీసులు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే తొర్రూర్ సీఐ గణేష్, ఎస్సై ఉపేందర్ పోలీస్ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు.వ్యవసాయ మార్కెట్ ఎదురుగా ఉన్న కాలీఫ్లవర్ చేనులోని వేప చెట్టుకు ముగ్గురూ ఉరివేసుకున్నట్లు గుర్తించారు.పోలీసులు మృతదేహాలను కిందికి దించి పోస్టుమార్టం కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుని భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.